



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 1 నవంబర్ 2025






## విజయ కృష్ణ సూపర్ బజార్

# లీజ్ మరో రెండేళ్లే



- ఈ లోపే చైర్మన్ దుకాణాలపై దండయాత్ర
- ఆక్షన్ లేకుండానే కేటాయింపులు
- లక్షల్లో వసూళ్ళు....ఎండికి తెలిసినా నో యాక్షన్
- ఇంకో రెండు దుకాణాలపై బేరాలు
- కలెక్టర్ టెండర్లు పిలవమన్నా నో ఆక్షన్
- చైర్మన్ బేరాలు..ఎండి వత్తాసు ..కలెక్టర్ ఆదేశాలు భేఖాతరు

2

విజయకృష్ణ సూపర్ బజార్ లీజు మరో రెండేళ్లలో ముగియనుంది...అందుకే చైర్మన్ దుకాణాలకు ఆక్షన్ పిలవకుండా అనుయాయులకు కట్టబెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఆరు దుకాణాల్లో నాలుగు దుకాణాలకు కేటాయింపులు జరిగిపోగా మిగిలిన రెండు దుకాణాలు డీల్ కుదరకే ఆగిందన్న టాక్ వినిపిస్తుంది. కలెక్టర్ అన్ని దుకాణాలకు టెండర్లు పిలవమంటే ఎండి పిలవకపోవడానికి కారణం ఏంటన్న దానిపై చర్చ మొదలైంది.

## తుపాను ప్రభావిత కుటుంబాలకు

### నిత్యావసరాలు, నగదు అందజేత

ప్రభుత్వ ఆదేశం మేరకు పంపిణీ చేసిన అధికారులు

జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఆర్డీవోలు



వివరాలు 2లో...

పండరీపురం తర్వాత దక్షిణ భారత దేశంలోనే

## మచిలీపట్నంకు ఎంతో ప్రాముఖ్యత



స్వయంభువుగా వెలసిన పాండురంగ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, నీలిమ దంపతులు

కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ : పండరీపురం తర్వాత దక్షిణ భారత దేశంలోనే మచిలీపట్నంకు ఎంతో ప్రాముఖ్యత ఉందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రికొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని చిలకలపూడిలో స్వయంభువుగా వెలసిన పాండురంగ స్వామి వారికి రాష్ట్ర మంత్రి సతీసమేతంగా పట్టు వస్త్రాలను సమర్పించి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



పండరీపురం తర్వాత దక్షిణ భారత దేశంలోనే

## మచిలీపట్నంకు ఎంతో ప్రాముఖ్యత



ఈ సందర్భంగా మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రిమీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 1929వ సంవత్సరంలో భక్త నరసింహులు, స్వామి వారిని ప్రసన్నం చేసుకుని అప్పటినుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయన్నారు. దాదాపు 50 సంవత్సరాల క్రితం రథయాత్రను ఆపివేయడం జరిగిందని, 2014 సంవత్సరంలో తిరిగి మళ్ళీ రథయాత్రను ప్రారంభించామన్నారు. బందరు పరిసర ప్రాంత ప్రజలే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా చాలామంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారన్నారు. శుక్రవారం కార్తీక శుద్ధ దశమి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నాయన్నారు వచ్చే నవంబర్ 5వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు.నవంబర్ 1వ తేదీన స్వామి వారి కళ్యాణం, 2వ తేదీన స్వామివారికి రథోత్సవము, 3 వ తేదీన స్వామి వారి తెప్పోత్సవం శివగంగా కాలేకాన్ పేటలో జరుగుతుందన్నారు. 4వ తేదీన రుక్మిణి అమ్మవారి కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు, 5వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా పల్లకి ఉత్సవము, సముద్ర స్నానాలు పెద్ద ఎత్తున భక్తులు స్నానం ఆచరిస్తారన్నారు. ఆరోజున సముద్ర స్థానం వద్ద గాని, దేవాలయంలో గాని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. మంగినపూడి బీచ్ లో ఉదయం సముద్రునికి హారతి కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. మునిసిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పిల్లలకు, వృద్ధులకు, మహిళలకు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు సజావుగా చేస్తామన్నారు. ప్రజలు ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని మంత్రికోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, సిటీ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు సుబ్రహ్మణ్యం, ఫణి కుమార్ అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి



హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:దేశ ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని రాష్ట్ర కన్వీనర్ మారు బోయిన కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం హనుమాన్ జంక్షన్లోని మానవతా కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తరిగొప్పులకు చెందిన బోకినాల సురేష్ కుమార్తె గీతిక మచిలీపట్నం పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండవ సంవత్సరం ఎం.బి.బి.ఎస్ చదువుతున్న విద్యార్థినికి మానవత హనుమాన్ జంక్షన్ వారు ట్యూషన్ ఫీజు నిమిత్తం 15,000 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జన్యావుల సత్యనారాయణ, మానవత అధ్యక్షులు బాజాల నరసింహారావు, కార్యదర్శి పాబోలు గణేష్ బాబు, డైరెక్టర్లు కొట్నాని రామచంద్రరావు, చెక్కా సుబ్బారావు, కూరెళ్ళ సుబ్బాచారి, వడ్డి రాజేశ్వర రావు, వేగిరెడ్డి సూర్యనారాయణ కార్యవర్గ సభ్యులు మరియు వెంకటస్వామి, మల్లికార్జునరావు,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయ కృష్ణ సూపర్ బజార్ లీజ్ మరో రెండేళ్లే

**ఈ లోపే చైర్మన్ దుకాణాలపై దండయాత్ర**

**ఆక్షన్ లేకుండానే కేటాయింపులు**

**లక్షల్లో వసూళ్ళు....ఎండికి తెలిసినా నో యాక్షన్**

**ఇంకో రెండు దుకాణాలపై బేరాలు**

**కలెక్టర్ టెండర్లు పిలవమన్నా నో ఆక్షన్**

**చైర్మన్ బేరాలు..ఎండి వత్తాసు ..కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు**



విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : బందర్ రోడ్డులోని విజయకృష్ణ సూపర్ బజార్ వందేళ్ల చరిత్ర కలిగిన సంస్థ... మరో రెండేళ్ళలో లీజు ముగుస్తుండడంతో కొత్తగా వచ్చిన చైర్మన్ దుకాణాలపై దండయాత్ర షురూ చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా దుకాణాలకు టెండర్లు పిలిస్తే సొంతానికి రూపాయి బిల్లు రాదని గ్రహించి నేరుగానే కేటాయింపులు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే నాలుగు దుకాణాలు తన అనుయాయులకు కట్టబెట్టగా మిగిలిన రెండు దుకాణాలకు భారీగానే ముడుపులు అడుగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఒకటి మెడికల్ షాపు కాగా మరొకటి హోటల్. వీటికి సంబంధించి ప్రస్తుతం డీల్ కుదరకే కేటాయింపులు జరగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల కొంతమంది బందర్ రోడ్డులోని విజయకృష్ణ సూపర్ బజార్ లో దుకాణాలకు టెండర్లు పిలవడం లేదని ఎండి, చైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ లక్ష్మీశాకి ఫిర్యాదు చేశారు. అయితే కలెక్టర్ టెండర్లు పిలవాలని ఆదేశించారు. కాని ఇప్పటిదాకా టెండర్లు పిలవకపోగా డీల్ కుదిరిన వారికి కేటాయింపులు చేస్తూ దుకాణాలు కేటాయించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మరోవైపు రెండు దుకాణాలకు సంబంధించి డీల్ కుదరకపోవడంతో పెద్ద మొత్తంలో ఎవరైతే చెల్లిస్తారో వారికి కేటాయించేందుకు రెడీగా ఉన్నట్లు సమాచారం. అయితే మెడికల్ షాపుకు సంబంధించి లీజు ఒకరి పేరు మీద ఉంటే మరొకరికి సబ్ లీజ్ ఇచ్చి నడిపిస్తున్నారనేది ప్రచారం జరుగుతుంది. అయితే కలెక్టర్ స్పందించి నేరుగా బందర్ రోడ్డులోని విజయకృష్ణ సూపర్ బజార్‌లోని అన్ని దుకాణాలకు టెండర్లు పిలవాలని, చైర్మన్ కనుసన్నల్లో జరిగిన దుకాణాల కేటాయింపులపై విచారణ జరపాలన్న డిమాండ్ వినిపిస్తుంది. చూడాలి ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఏ మేరకు స్పందిస్తారోనని...





## తుపాను ప్రభావిత కుటుంబాలకు నిత్యావసరాలు, నగదు అందజేత



ఎన్‌టీఆర్ జిల్లా, అక్టోబర్ 31, మేజర్ న్యూస్ : పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న తుఫాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన సాయాన్ని అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. విజయవాడ రెవెన్యూ డివిజన్లోని 27 పునరావాస కేంద్రాలలో ఉన్న 348 కుటుంబాలకు జేసీ ఇలక్కియ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య నిత్యావసరాలు, నగదు అందజేశారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ఆర్డీవో కే.చైతన్య మాచవరం పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన 25 కిలోల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ చక్కెర, కేజీ పామాయిల్, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళదుంపలు అందజేశారు. వీటితోపాటు కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000ల నగదును అందించారు. జేసీ ఇలక్కియ విజయవాడ పశ్చిమ మండలం భవానీపురంలో నిత్యావసరాలు, నగదు అందజేశారు. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలసి నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ 131 మత్స్యకార కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. ప్రభుత్వం ఆదేశించినట్లుగా మత్స్యకార కుటుంబాలకు అదనంగా 25 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ, ఏటూరు గ్రామాలలోని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న 21 కుటుంబాలకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, తహసిల్దార్ రామకోటేశ్వరరావు నిత్యావసరాలు, నగదు అందజేశారు. తిరువూరు రెవెన్యూ డివిజన్‌లోని సుమారు 90 తుపాను ప్రభా విత కుటుంబాలకు ఆర్డీఓ కె.మాధురి, తహసిల్దారులు నిత్యావసరాలు, నగదు అందజేశారు.

## వరద బాధితులకు ప్రభుత్వ సాయం అందజేత



హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:: మొంథా తుఫాన్ ధాటికి నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం అండగా నిలవడంతో పాటు తక్షణసాయంగా నిత్యావసరాలు, నగదు సహాయం అందించడం కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమయిందని రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, ఎన్ఎస్ఎల్పీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ అన్నారు. బాపులపాడు మండలంలోని పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని గురువారం తహసీల్దార్ మురళీకృష్ణతో కలిసి టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ఉమామహేశ్వరపురం(38), వీరవల్లి(16), పెరికీడు(8), ఎ.సీతారాంపురం(7) బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందజేసిన 25కేజీల బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలు, తదితర నిత్యావసరాలతో పాటు ప్రతి కుటుంబానికి రూ. 3వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేష్, రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సన్నద్ధం చేస్తూ తుఫాన్ కారణంగా ఏటువంటి భారీ నష్టం జరగకుండా సమర్థవంతంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు దాతలు అందించిన సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుండపనేని ఉమవరప్రసాద్, వేగిరెడ్డి పాపారావు, మొవ్వా వేణుగోపాల్, ఘట్టా సురేష్, కొండపల్లి వెం కటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, పాండురంగారావు, సర్పంచ్ పిల్లా అనిత, పీఏసీఎస్ చైర్పర్సన్ కలపాల నాని, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, తెలుగుయువత జిల్లా కార్యదర్శి మం దాది రవీంద్ర, రెవిన్యూసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఏ ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించనుంది

**విజయవాడ, అక్టోబర్ 31, మేజర్ న్యూస్ :** భారీ–ఉద్గార పరిశ్రమ రంగాల డీకార్బనైజేషన్‌ను వేగవంతం చేయడానికి సిఓపి28లో ప్రారంభించబడిన ప్రపంచ బహుళ–వాటాదారుల చొరవ అయిన ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ యాక్సిలరేటర్ (ఐటిఏ), నవంబర్ 4, 2025న న్యూఢిల్లీలో జరిగే ఉన్నత స్థాయి కార్యక్రమంలో దాని ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించి, ఇండియా ఇన్‌సైట్స్ బ్రీఫింగ్ అనే ప్రత్యేక నివేదికను విడుదల చేస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి), కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సహకారంతో చేపట్టిన సన్నాహక పనిపై ఆధారపడి, ఐటిఏ ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్ ప్రారంభించడం వెంటనే దాని అమలు ప్రారంభాన్ని సూచిస్తుంది. ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ నాయకులు, ఆర్థిక సంస్థలు, పర్యావరణ వ్యవస్థ భాగస్వాములతో చురుకైన నిశ్చితార్థంతో తుది పెట్టుబడి నిర్ణయాలు వైపు వాణిజ్య–స్థాయికి దగ్గరగా ఉన్న ఉద్గారాలను శుభ్రపరిచే పారిశ్రామిక ప్రాజెక్టులను వేగంగా ట్రాక్ చేయడానికి కీలకమైన అడ్డంకులను పరిష్కరించే లక్ష్య పరిష్కారాలను అందించడంపై అమలు దశ దృష్టి పెడుతుంది. ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ యాక్సిలరేటర్ (ఐటిఏ) ప్రపంచ వాతావరణ ఆశయాన్ని పెట్టుబడి పెట్టదగిన పారిశ్రామిక చర్యగా అనువదించడానికి పనిచేస్తుంది, ఆర్థిక, విధాన అమరిక, పరిశ్రమ భాగస్వామ్యాలను సమీకరించడం ద్వారా తక్కువ–కార్బన్ సాంకేతికతలు, పెద్ద–స్థాయి విస్తరణ మధ్య అంతరాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తుంది. భారతదేశం, బ్రెజిల్, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా ప్రాంతంతో సహా దాని దేశ కార్యక్రమాల ద్వారా, ఐటిఏ ఎఫ్ఐడికి ప్రాజెక్టులను వేగవంతం చేయడం, భాగస్వామ్య మౌలిక సదుపాయాలను నిర్మించడం, ఉద్గార–ఇంటెన్సివ్ రంగాలలో పోటీతత్వాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుంది. ఈవెంట్ రోజున, ఐటిఏ, బిసిజితో భాగస్వామ్యంతో, 'ఇండియా ఇన్‌సైట్స్ బ్రీఫింగ్: అన్‌లాకింగ్ ఇండియాస్ క్లీన్ ఇండస్ట్రియలైజేషన్ ఆపర్చునిటీ' అనే కొత్త నివేదికను విడుదల చేస్తుంది, ఇది క్లీన్ ఇండస్ట్రియల్ వృద్ధి పెట్టుబడిని ఎలా సమీకరించగలదో, భారతదేశ ప్రపంచ పోటీతత్వాన్ని ఎలా పెంచుతుందో, అభివృద్ధి చెందుతున్న క్లీన్ ఎకానమీలో దేశాన్ని అగ్రగామిగా ఎలా ఉంచుతుందో హైలైట్ చేస్తుంది. ఇన్‌సైట్ బ్రీఫింగ్ పెట్టుబడికి కీలకమైన అడ్డంకులను గుర్తిస్తుంది, పెద్ద–స్థాయి పారిశ్రామిక డీకార్బనైజేషన్‌ను ఉత్ప్రేరకపరచడానికి మార్గాలను వివరిస్తుంది. రాబోయే రెండు నుండి మూడు సంవత్సరాలలో భారతదేశ క్లీన్ ఇండస్ట్రియల్ ప్రాజెక్టుల మొదటి తరంగాన్ని ఎఫ్ఐడికి తీసుకురావడానికి ఐటిఏ సహాయం చేస్తుంది. దాని సన్నాహక విశ్లేషణలో భాగంగా, ఐటిఏ అల్యూమినియం, స్టీల్, సిమెంట్, రసాయనాలు (అమ్మోనియా, మిథనాల్), విమానయానం వంటి రంగాలలోని 65 కంటే ఎక్కువ సంభావ్య ప్రాజెక్టులను మ్యాప్ చేసింది, వీటిని ఎఫ్ఐడిని చేరుకునే సామర్థ్యం ఉన్న వాటిని గుర్తించడానికి, పురోగతిని అడ్డుకునే అడ్డంకులను అంచనా వేయడానికి.. నవంబర్ 4న జరిగే కార్యక్రమంలో అంతర్దృష్టుల బ్రీఫింగ్ విడుదల, క్లోజ్డ్–డోర్ వర్క్‌షాప్ ఈ పరివర్తనకు పునాది వేస్తాయి. ఈ కార్యక్రమం సీనియర్ ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ నాయకులు, ఫైనాన్షియర్లు, రసాయనాలు, ఇంధనాలు వంటి కీలక రంగాలలోని విలువ–గొలుసు వాటాదారులను సమావేశపరిచి పెట్టుబడి అడ్డంకులను తొలగించడంలో సమన్వయం చేసుకుంటుంది.

క్లోజ్డ్–డోర్ వర్క్‌షాప్ క్లీన్ ప్రాజెక్ట్‌ల కోసం ప్రణాళికలను ఆపరేటింగ్ ప్లాంట్‌లుగా అనువదించడానికి సమీప–కాలిక పరిష్కారాలను, కార్యాచరణ దశలను అన్వేషిస్తుంది. ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ యాక్సిలరేటర్ మేనేజింగ్ డైరెక్టర్ జేమ్స్ స్కోఫీల్డ్ ఇలా అన్నారు: "భారతదేశం యొక్క పారిశ్రామిక పరివర్తన ఆర్థిక వృద్ధి, పోటీతత్వం, వాతావరణ ఆశయాన్ని నడిపించడానికి ఒక తరంలో ఒకసారి వచ్చే అవకాశాన్ని సూచిస్తుంది. ఇన్‌సైట్స్ బ్రీఫింగ్, వర్క్‌షాప్ భారతీయ క్లీన్ ఇండస్ట్రియల్ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. డీకార్బనైజేషన్ వాణిజ్యపరంగా లాభదాయకంగా, స్కేలబుల్‌గా ఎలా ఉంటుందో వివరించడం ద్వారా మేము చర్యను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. సమృద్ధిగా తక్కువ–ధర ఇంధన శక్తినిచ్చే ఉత్పత్తి, డైనమిక్ ప్రైవేట్ రంగం, నికర సున్నా వైపు బలమైన విధాన వేగంతో పదార్థాలు, ఇంధనాలు, సాంకేతికతలను శుభ్రపరచడానికి ప్రపంచ మార్పుకు నాయకత్వం వహించడానికి భారతదేశం ప్రత్యేకంగా స్థానంలో ఉంది. ఈ పరివర్తన కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది, పెట్టుబడులను ఆకర్షిస్తుంది, దేశం యొక్క దీర్ఘకాలిక ఇంధన స్థితిస్థాపకతను బలోపేతం చేస్తుంది. భారతదేశానికి ఇప్పుడు క్లీన్‌ను నిర్మించడానికి ఒక ఉత్తేజకరమైన అవకాశం ఉంది, క్లీన్ ఇండస్ట్రియల్ నాయకత్వం కోసం దాని ఆశయాన్ని, ప్రపంచవ్యాప్తంగా మనం ఇప్పటికే చూస్తున్న ఊపుకు అర్థవంతంగా దోహదపడే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది."



## ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ 'కన్సంప్షన్ ఫండ్' ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రఖ్యాత ఫండ్ హౌస్‌లలో ఒకటైన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, 'ఎల్ఐసి ఎంఎఫ్ కన్సంప్షన్ ఫండ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది కన్సంప్షన్ థీమ్‌ను అనుసరించే ఒక ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్. ఈ స్కీమ్ యొక్క న్యూ ఫండ్ ఆఫర్ అక్టోబర్ 31న ప్రారంభమై, నవంబర్ 14న ముగుస్తుంది. నిరంతర అమ్మకం, తిరిగి కొనుగోలు (రిపర్చేజ్) కోసం ఈ స్కీమ్ నవంబర్ 25న తిరిగి తెరవబడుతుంది. ఈ స్కీమ్‌కు ఫండ్ మేనేజర్లుగా సుమిత్ భట్నాగర్, కరణ్ దోషి వ్యవహరిస్తారు. దీనికి నిఫ్టీ ఇండియా కన్సంప్షన్ టోటల్ రిటర్న్ ఇండెక్స్ బెంచ్ మార్క్‌గా ఉంటుంది. వినియోగం, వినియోగ సంబంధిత రంగాలు, అనుబంధ రంగాల్లో నిమగ్నమైన కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీలతో కూడిన యాక్టివ్‌గా నిర్వహించబడే పోర్ట్‌ఫోలియో ద్వారా దీర్ఘకాలిక మూలధన వృద్ధిని అందించడం ఈ స్కీమ్ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## నేడు కృష్ణలంక పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

### ఏపీ సిపి డిసిఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్రబాబు

**కృష్ణలంక మేజర్ న్యూస్ :** ది 01-11-2025 శనివారం ఉదయం, 08:00 గంటల నుండి 11:00 గంటల వరకు 33/11 కెవిపిఎస్ఆర్ ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి హై స్కూల్ రోడ్డు ఫీడర్ విద్యుత్ లైన్లు మరమ్మత్తులు, మెయింటినెన్స్ ఉన్నందువలన కృష్ణలంక పరిధిలోని విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీ సిపి డిసిఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్రబాబు తెలియజేయడమైనది. సరఫరా నిలుపు ప్రదేశాలు, మసీదు వీధి, శంకర్ మఠం వీధి, పెద్ది వారి వీధి, గుండు కోటయ్య వీధి, లాల్ బహుదూర్ వీధి, బాబురావు వీధి, బీచ్ రోడ్డు, కల్పనా ప్రిన్స్ రోడ్డు, రెహమాన్ స్ట్రీట్, వల్లూరు వారి వీధి పచ్చ మేడ బజార్ గుంటూరు వారి వీధి, రాణి తోట ఏరియాలో కొంత భాగం ఆ ఏరియాలోని విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరుచున్నామన్నారు.

## తుఫాను బాధితులకు నిత్యవసరాలు నగదు అందించిన కూటమి నాయకులు



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండలం కె.తాడేపల్లి గ్రామం పునరావాస కేంద్రంలో మొంథా తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన వేమవరం కుమ్మరిపాలెం బాధితులకు ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా బియ్యం,కందిపప్పు,పంచదార, ఉల్లిపాయలు,మంచి నూనె, కూరగాయలు తదితర వస్తువులను బాధితులకు పంపిణీ చేశారు.మొత్తం 60 కుటుంబాలకు నగదును ప్రభుత్వం చెప్పిన విధంగా కూటమి నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు పిఏసిఎస్ చైర్మెన్ ధూళిపాళ్ల రమేష్, కె.తాడేపల్లి టీడీపీ పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు సాయి,మాజీ టీడీపీపార్టీ అధ్యక్షుడు బొర్రా పున్నారావు,వేముల కొండా(నాగరాజు), ఎస్ టి సెల్ అధ్యక్షుడు తేజవోతు శివ,కుంచం శేఖర్,టూ టౌన్ ఎస్సై హరి ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి దుర్గా ప్రసాద్, రెవిన్యూ అధికారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న వేరువేరు కుటుంబాలను శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించి వారికి ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరులో అనారోగ్యంతో బాధపడుతున్న జుజ్జవరపు పద్మజ ను రాష్ట్ర గౌడ కార్పొరేషన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా గురుమూర్తి అందించిన పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా పద్మజకు అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన తట్టుకూరి సోమనాథం కూడా అనారోగ్యంతో బాధపడుతుండగా గురుమూర్తి అందించిన పదివేల రూపాయలను ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితులతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంశీకృష్ణ రెడ్డి, వల్లూరు రాంబాబు, తట్టుకూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఏ కొండూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని ఏ కొండూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 31న నరసాపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ లెవెల్ షటిల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఏ కొండూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి వనపర్ల జోయల్ సాత్విక్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు డి జే యం డి ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థి ప్రధానోపాధ్యాయులు, పిడి దుర్గారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకరిస్తూ వైయస్సార్సీపి చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా పోలిశెట్టిపాడు గ్రామంలో సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు భూక్య గన్యా, జిల్లా పార్టీ సెక్రటరీ తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగుల రాధాకృష్ణమూర్తి, వైసీపీ సీనియర్ నాయకులు వాసం రామకృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు బి.వి.ఆర్, చల్లపల్లి మహేష్, వాసం దేవిలాల్, గొల్ల కొండ చెన్నారావు, చెరుకూరి శేషగిరిరావు, తాళ్లూరి నాగరాజు, తాళ్లూరి వీరయ్య, గొల్లమందల మహేష్, పలగానే జగదీష్, అత్తనూరి హరిచంద్ర రెడ్డి, పలగాని అంజి, గురజాల సన్నీ పాల్గొన్నారు.

## నిత్యవసరాలు పంపిణీ చేసిన జనసేన, టిడిపి నాయకులు



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్ లోని పలు రేషన్ దుకాణాల వద్ద జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు మోంథా తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, పార్టీ మండల అధ్యక్షులు గుంపా గంగాధరరావు, రాపర్ల ఎంపిటిసి సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, కొప్పరాతి శ్రీకాంత్ లతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండపాక శంకర్ బాబు తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.



## తుఫాను బాధితులకు నిత్యవసరాలు అందించిన ఎమ్మెల్యే

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** ముంతా తుఫాను బాధితులకు ప్రభుత్వం సరఫరా చేసిన నిత్యవసర సరుకులను తోట్లవల్లూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలు, మంచి నూనె, కూరగాయలు తదితర వస్తువులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తహసిల్దార్ కుసుమకుమారి, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు లుక్కా రేణుకా రావు, కళ్ళేం వంశీకృష్ణారెడ్డి, వల్లూరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కైలే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని పలు గ్రామాల్లో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ సందర్శించారు. మండలంలోని పమిడిముక్కల, కృష్ణాపురం, పెనుమత్స,, చోరగుడి గ్రామాలలో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువు నాయకులతో కలిసి పర్యటించారు. పంట నష్టం వివరాలను ఈ సందర్భంగా రైతులను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాల్సిన అవసరం ఉందని, రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, మండల వైస్ ఎంపిపిలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు గొరికిపూడి బుజ్జి, కనుమూరి వెంకటేశ్వరరావు, కోడిబోయిన కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు బొల్లా సాంబశివరావు, ఎంపిటిసి సభ్యులు గురిందపల్లి వంశీ, వీర్ల ఆదిశేషు, అబ్దుల్ అజీజ్, దిట్టకవి శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ చైర్మన్ 'బండి'కి శుభాకాంక్షలు తెలిపిన నరేష్ తదితరులు



**పామర్రు మేజర్ న్యూస్ :** ఉమ్మడికృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ జన్మదిన వేడుకలలో పామర్రు నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మచిలీపట్నంలోని జనసేన కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలలో పామర్రు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధరరావు, రాపర్ల ఎంపిటిసి సభ్యులు కూనపురెడ్డి సుబ్బారావు, తోట్లవల్లూరు మండల ప్రధాన కార్యదర్శి బర్మా అశోక్, కొప్పరాతి శ్రీకాంత్ తదితరులు రామకృష్ణ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి దుశ్శాలువాతో సత్కరించారు.

# మొంథా తుఫాన్ బీభత్సం దివిసీమ ప్రాంత వాసులు కన్నీటి పర్వతం







**నాగాయలంక అక్టోబర్ 31 మేజర్ న్యూస్:** మొంథా తుపాన్ నేపథ్యంలో దివిసీమ తీర ప్రాంత రైతుల జీవనాధారమైన వరి పంటను వేసిన రైతులు వారి కళ్ళ ఎదుట దెబ్బతిన్న వరి కంకులను చూసి పంటలను కన్నీటి పర్వతం అవుతున్నారు వరి పంట పొట్ట దశలో ఉన్నందున వీచిన గాలులకు పొట్ట పగిలిపోయి గింజ లేక తప్ప కంకులు వచ్చి నీరు కారి పనికిరాని విధముగా వరి పంట గలదు లేత దశలో ఉన్న కొంత వరి పొలం మునిగి ఉన్నది ఆరు గాలం శ్రమించి పండించిన పంట చేతకు వచ్చే దశలో పెట్టిన పెట్టుబడి అయినా రాధని బాధలు వ్యక్త పరచుతున్నారు. కొంత భాగం పడిపోయినది. కొంత భాగం గాలికి బాగా అటూ ఇటూ ఒక దానికి ఒకటి వరిమొక్కలు రాసుకొని గాలి ప్రవాహానికి వర్షము నీటి కంకులలోకి చొరబడి తప్ప కంకులు వచ్చుచున్నవి. రైతులకు అపార నష్టం జరిగింది. తుపాన్ ప్రభావం చేత దివిసీమ ప్రాంతంలో నదీ జలాలలో సముద్ర జలాలలో వేట ఆడుకుల మతాలకు అతీతంగా కొంతమంది బ్రతుకుతెరువు కొరకు కుల మతాలకు అతీతంగా భార్య బిడ్డలతో కలిసి రాత్రి పగలు దీపాలవెలుగులతో చేపలు వేటనే జీవనాధారంగా మార్చుకొని చేపల వేట పీతల వేట రొయ్యల వేట సాగించుచు జీవనోదారం చేయుచున్నారు. నాగాయలంక గ్రామంలో కృష్ణ నదిలో మత్స్య సంపదపై ఆధారపడి బ్రతుకుతున్న మత్స్యకారులు ఓసి కులమకు చెందిన వారు, ఎస్సీ ఎస్టీ కులంనకు చెందినవారు బీసీ కులమునకు చెందినవారు అనేక రకాలుగా కలిసికట్టుగా వేటనే జీవనోదారంగా మత్య సంపద పై వచ్చు ఆదాయంతో కుటుంబాలను పోషించుకొనుచు నివసిస్తున్నారు. గత కొంతకాలంగా విపత్కర పరిస్థితులలో వరదల కారణంగా గాలుల కారణంగా తుపానుల కారణంగా వేట నిషేధించారు. నిషేధ కాలములో కనీసం పట్టించుకునే నాధుడే లేరని వేయికళ్లతో వేచి చూస్తున్నారు.

నాగాయలంక గ్రామంలో కృష్ణా నది ఒడ్డున వేటాడు సముద్రపు బోట్లు నదీ ప్రవాహములో వేటాడు బోట్లు నామలు, మర పడవలు చేపలు తయారు చేసి ఇతర ప్రాంతాలలోని విశాఖ పట్నం అమలాపురం లాంటిదూరపు ప్రాంతాలలో ఉన్న వారికి విక్రయించూ ఆ ప్రదేశాల్లో గల సముద్ర ప్రవాహానికి వరద ప్రవాహానికి కొంత భాగం ధ్వంసం కాబడిన బోట్లను తెప్పించి వాటికి రిపేర్లు చేయించి మరలా విక్ర యించుటకు వ్యాపారస్తులు నాగాయలంక గ్రామంలో క్రిష్ణానది ఒడ్డున వాటిని ఉంచి రిపేర్లు చేయించుచు ఉంటున్నారు. రిపేర్లు అయినా తదుపరి డోర్ డెలివరీ క్రింద క్రేన్ల సహాయంతో ఎత్తి విశాఖపట్నం రాజమండ్రి తదితర వారి ప్రాంతాలకు మరల వారి వారి యజమానులకు చేర్పించి మరియు కొన్ని నూతన బోట్లు నామలు, పడవలు వ్యాపారస్తు లకు విక్రయించే వ్యాపారస్తులు ఉన్నారు. వీరు దివిసీమ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులకు జీవనోపాధి కొరకు సహాయము చేయించుచు న్నారు. మొంథా తుఫాన్ దృష్ట్యా నదీ జలాల వేటపై నివసించే పేద వారివి కొన్ని పడవలు ఒడ్డున కట్టి వేయుట చేత ఒకదానికి ఒకటి తగులుకొని ధ్వంసం కాబడినవి కొన్ని పడవలు విరిగిపోయినవి. వీరిలో అత్యంత నిరుపేదలైన వ్యక్తులు కలరు కానీ నాగాయలంక గ్రామంలో వివిధ వ్యాపారాలు చేయుచున్న వ్యక్తులు తమ యొక్క పలుకుబడిని ఉపయోగించి కృష్ణా నదిలో చేపలు వేట జీవనాధారం లేక పోయినను వారు వేరే వేరే వృత్తులలో నివసిస్తున్నను గతంలో అక్రమ లైసెన్సులు పొంది వాటి ఆధారముగా ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారిచే గతంలోని లైసెన్సులు చూపించి నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి సహాయ సహకారములు అందకుండా అక్రమంగా లైసెన్సులు కలిగిన వ్యక్తులు నదీ ప్రవాహంలో వేటగాని సముద్ర ప్రవాహంలో వేటగాని చేయని వారు వేరే వృత్తులలో ఉదాహరణకు వెల్డింగ్ మిషన్స్ వర్క్స్ రాడ్ బెండింగ్ వర్క్స్ పిండి మిషన్ వర్క్స్ ఫౌండ్రీ వర్క్స్ తదితర పనులలో నివసించే వ్యక్తులు ముందుండి అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందుతున్నారు. వీరి వల్ల నిజమైన మత్స్యకారులకు అన్యాయం జరుగుతున్నది. దీనిపైన సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై చర్య తీసుకుని మొంథా తుఫాన్ దృష్ట్యా నష్టపోయిన వారికి ఇతర ప్రాంతాల నుండి వ్యాపారరీత్యా నాగాయలంక గ్రామంలో వ్యాపారాలు నిర్వహించుచున్న రొయ్యల వ్యాపారస్తులు పీతల వ్యాపారస్తులు చేపల వ్యాపారస్తులు కంపెనీ నిర్వహించి వ్యక్తుల గురించి ఆరా తీసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయకరుస్తారని మొంథా తుపాన్ దృష్ట్యా పంటలు కోల్పోయిన రైతాంగానికి సహాయ సహకారం చేస్తారని ఇండ్లు కూలిపోయిన వారిని ఆదుకుంటారని నివాస సౌకర్యం కల్పిస్తారని పరిశీలన నిమిత్తం విచ్చేసినటువంటి అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావుని మార్కెటింగ్ యాడ్ ఛైర్మన్ బుల్కిని నాగాయలంక తెలుగుదేశం పార్టీ నాయకులు మెండు లక్ష్మణరావుని, పరిశీలన నిమిత్తం విచ్చేసినటువంటి అధికారులను గ్రామ పెద్దలను కూటమి నాయకులను కోరుచున్నారు. గతంలో కృష్ణా నదిలో అక్రమంగా ఇసుక బోట్ల ద్వారా ఇసుకను సర్ఫ్రా చేసినటువంటి బోట్లు జంసమైన వాటిని ఇప్పుడు ధ్వంసం అయినట్లుగా చూపించుటకు ప్రయత్నించుచున్న బోటు యజమానులపై అక్రమ ఇసుక వ్యాపారం చేయుచు వాటిని నూతన ప్రభుత్వములో మునిగిపోయినట్లుగా చూపించి అక్రమార్కులపై ఎంక్వయిరీ చేసి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేస్తారని కుల మతాలకు అతీతముగా కూటమి నాయకులను మత్స్యకార సోదరులు కోరుచున్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన శాస్త్రవేత్తలు అధికారులు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలం లోని చీమలపాడు, ఏ కొండూరు గ్రామాలకు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు, కె.వి.కే శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులు తుఫాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పంటల నష్ట తీవ్రతను, నివారణ చర్యలను రైతులకి సూచించారు. ఈ సందర్భంగా అధికారులు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు పంట నుండి నిలబడి ఉన్న అదనపు నీటిని తీసివేయాలని ఎండగా వున్న సమయంలో 1-2% పొటాషియం నైట్రేట్ లేదా 19:19:19, బొరాక్స్ 1.5గ్రా/లీ ద్రావణాన్ని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యగా, 90 రోజుల పంటలో కాయ తెగులును నివారించడానికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 600 గ్రా/ఎకరానికి పిచికారీ చేయాలని ఆకుల మీద వచ్చే మచ్చ తెగుళ్ళను నివారించడానికి కార్బెండజిమ్, మాంకోజెబ్ మిశ్రమాన్ని 2.5 గ్రా/లీ పిచికారీ చేయాలన్నారు. ఆకుమచ్చ తెగులు కనపడితే ప్రొఫికనోజోల్ 200 మి.లి ఎకరానికి పిచికారి చేయవలసిందిగా సూచించారు. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ళను డ్రోన్‌లను ఉపయోగించడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేసుకొని కొంత వరకు పంటను కాపాడుకోవల సిందిగా సూచించారు. నష్టపోయిన పంటల వివరాలను శాస్త్రవేత్తలకు అధికారులకు తెలిపిన పిఏసిఎస్ అధ్యక్షులు బెజవాడ శంకర్ క్షేత్ర సందర్శనలో డాక్టర్ ఏ. మనీ డిన్ వ్యవసాయ ఇంజనీరింగ్, లాం, ఆంగ్రూ, డి.ఎం.ఎఫ్ విజయ కుమారి, వ్యవసాయ జిల్లా అధికారి, డాక్టర్ ఎం. రవి కిషోర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాక్టర్ పి.యన్ శివ ప్రసాద్, డాక్టర్ ఎన్ రాజశేఖర్, బి నాగార్జున ఏఈ ఓలు, పిఏసిఎస్ అధ్యక్షులు బెజవాడ శంకర్, పాక్స్ చైర్మన్ టిడిపి ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ బాజీ, బెజవాడ ఆదిశేషులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యత దినోత్సవం




**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, రాజనీతి శాస్త్ర విభాగం వారి ఆధ్వ ర్యంలో కళాశాలలో విజిలెన్స్, జాతీయ సమైక్యత దినోత్సవం కళాశాల కం ప్యూటర్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ రజనీకాంత్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాధవి అధ్యక్షతన ఒక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఉద్దేశిం చి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విజిలెన్స్ వారో త్సవాలలో భాగంగా అవినీతి నిరోధక రహిత సమా జంగా ఉండాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులు సమాజంలో ఎలాంటి వివక్షత లేకుండా అందరూ కూడా సమానమైన దృష్టితో సమాజంలో జీవించాలని మనమందరం జాతీయ సమైక్యతను పరిరక్షించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ టి శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశంలో కుల మతాలు భాష వ్యత్యాసాలు లేకుండా అందరూ ఒకే జాతికి చెందిన వారమని అనే భావనను ప్రతి ఒక్కరిలో ఉండాలని చెప్పారు. అనంతరం కళాశాల కంప్యూటర్ సైన్స్ లెక్చ రర్ రఫియా అందరి చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కేఆర్ మంజుల, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డా. ఎం సుందరావు, డాక్టర్ జి సురేష్ బాబు, డాక్టర్ ఎల్ వి కృష్ణారావు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న వరి పంట నష్టాన్ని పరిశీలిస్తున్న ఏవో సునీల్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ అక్టోబరు 31 :** మొంథా తుఫాను ప్రభావంతో గుడ్లవల్లేరు మండలంలో దెబ్బతిన్న టువంటి వరి పంటను ప్రభుత్వం ఆదేశాలు మేరకు పంట నష్ట నమోదు చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులతో గుడ్లవల్లేరు మండల వ్యవసాయ అధికారి సునీల్ కౌతరం తదితర గ్రామాలు పర్యవేక్షించారు. ప్రస్తుతానికి మండలంలో 9000 హెక్టార్లు వరి సాగు సాగు చేయగా 1502 హెక్టార్లు వరి పంట దెబ్బతిన్నట్లుగా ప్రాథమిక వంట నష్టం అంచనాను జరిగిందన్నారు. గురువారం అన్ని గ్రామాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు పంట నష్టాన్ని యాప్ ద్వారా నమోదు చేయడం జరిగిందని అన్నారు. రైతులు తమ పొలాల్లో నీటిని త్వరగా తీసివేయడం ద్వారా కొంతమేరకు నష్టాన్ని తగ్గించవచ్చు ధాన్యం రంగు మారకుండా కాపాడుకోవచ్చు అని రైతులకు సునీల్ సూచించా రు. రైతులు ఎటువంటి ఆబ్జెక్ట్స్ వాడకుండా తమకు జరిగినటువంటి నష్టాన్ని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా తెలియజేస్తే నష్టాన్ని పరిశీలించి నమోదు చేస్తామని ఏఓ తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ రెండు రోజులు ఫీల్డ్ లో ఉండవలసిందిగా తెలియజేశారు రైతులు కూడా వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించవలసిందిగా ఏఓ కోరారు.

## నడకుదుటి వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఫెర్రీలోని రామాలయంలో టీడీపీ నాయకులు నడకుదు టి విఘ్నేశ్వరరావు కుమారుని వివాహ మహోత్సవం శుక్రవా రం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో పా ల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నూతన వధూవరులు యశ్వంత్, వాణిలను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరంలో పునరావాస వాసులకు ఆర్థిక సహాయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం గ్రామంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు మైలవరం టౌన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తుఫాన్ ప్రభావానికి పునరావాస కేంద్రాల వద్ద నివాసం ఉంటున్న ప్రజలకు మైలవరం ఎమ్మార్వో, మైలవరం ఎస్ఐ సుధాకర్ లచే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత పాల్గొన్నారు.

## మురుగు డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన పూడికను వెంటనే తీయించాలి





**మొవ్వ మేజర్ న్యూస్ :** నిడుమోలు గ్రామపంచాయతీలో ఎస్టీ కాలనీలో ఉన్న చెరువులో నీటిని బయటకు మళ్లిస్తున్నారు, మరోపక్క వర్షాలతో పొలాల్లో మురుగునీరు నిల్వ ఉంది. చెరువులో నుండి నీటిని హైస్కూల్ రోడ్డు పక్కన ఉన్న మురుగు కలవకు మళ్లిస్తున్నారు. మురుగుకాలవ పక్కన ఉన్న పంట పొలాల్లోకి అదనంగా ఈ చెరువు నీరు చేరి వరి పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది. కావున పంచాయతీ వారు చెరువులో ఉన్న నీటిని మురుగు డ్రైనేజీ కాలువలో కలిపే ముందు డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను వెంటనే తొల గించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల డిమాండ్‌ను పరిశీలించిన పంచాయతీ వారు ఒకరోజు పని చేయించి పూర్తికాకుండానే ఆపేయటాన్ని రైతులు ఆవేదన చెందుతున్నారు. కావున నిడుమోలు పంచాయతీ అధికారు లు మురుగు డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తీయించిన తర్వాతే చెరు వులో నీటిని మురుగు కాలువకు మళ్లించాలని కోరుతున్నారు. శుక్రవారం మురుగు కాలువను స్థానిక రైతులు పరిశీలించినారు. పంచాయతీ వారు రైతు ల యొక్క పరిస్థితిని అర్థం చేసుకొని మురుగు కాల్వలో ఇంకా మిగిలి ఉన్న పూడికను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నాయకులు మద్దుల బసవరావు, నీటి సంఘం నాయకులు జొన్నలగడ్డ రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## వైభవముగా కార్తీక మాస పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పవిత్ర కార్తీక మాసంలో శివాలయా లలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నారు. కార్తీక మాసం 10వ రోజు దశమి శు క్రవారం భక్తులు కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి స్థానిక శివాల యంలోని రాజశేఖర్ స్వామి వారికి, మండల పరిధిలోని వేకనూరు ఉభయ ముక్తేశ్వర స్వామి ఆలయంలోని మల్లేశ్వర స్వామి వారికి, దక్షిణ చిరువోలు లంక కృష్ణా నది పాయల నడుమ స్వయంగా వెలిసిన బాల శివ శంకర భగవాన్ ఆలయాలకు భక్తులు పోటెత్తి స్వామివార్లకు అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు.లింగాష్టకం లలిత సహస్రనామ పారాయణం భక్తులు సామూహికంగా పారాయణం చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించారు రాజశేఖర స్వామి వారి దేవస్థానం ఆలయ అర్చకులు సాయి పవన్ కుమార్ స్వామివారిని ఉజ్జయిని మహాకాళేశ్వర్ అలంకారంలో తీర్చిదిద్దారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని విశేషంగా అలంకరించటంతో భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు భక్తులకు కావలసిన ఏర్పాట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) బాల బాల శివ శంకర భగవాన్ ఆలయ నిర్వాహకురాలు గుడిసే విజయలక్ష్మిలు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పరివేక్షించారు కార్తీక మాస పూజోత్సవాలను పరిష్కరించుకొని ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మొంథా తు ఫాన్ బాధిత కుటుంబా లకు పామర్రు శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా నిత్యవసర సరుకులను అందజేశారు. మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో శుక్రవారం బాధి త కుటుంబాలకు 25 కిలోల బియ్యం, పంచదార, కందిపప్పు, ఉల్లిపా యలు, బంగాళాదుంపలు కిలో వంతున, ఒక లీటర్ మంచి నూనె ప్యాకెట్ వంతున అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తహసిల్దార్ బి.శ్రీను నాయక్, ఎండిఓ జె.విమాదేవి, స్థానిక విఆర్ఓ ఫణి కుమార్ లతోపాటు రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉరుటూరులో నిత్యవసరాలు అందించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉరుటూరు గ్రామ పంచాయ తీ కార్యాలయం వద్ద ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా పంపిణీ చేశారు. శు క్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చాట్ల రమేష్, పానుగంటి సందీప్, మంతెన వీరాంజనేయులుతోపాటు అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాజాలో పూరిల్లు దగ్ధం



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాల గ్రామంలో విద్యు త్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఉప్పలపు రామయ్య చెందిన తాటి ఆకుల పూరిల్లు, పశువుల చావిడి అగ్నికి ఆహుతి అయ్యినట్లు మొవ్వ అగ్నిమాపక అధికారి కే వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం ఎంత అనేది చేయాల్సి ఉంది.

## మత్స్యకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుం బాలకు ప్రభుత్వం తరపున జాయింట్ కలెక్టర్ నవీన్ ఆర్డీవో స్వాతి లు నిత్యవసర సరుకులు అందజేశారు. శుక్రవారం మండల పరిధిలోని పులిగడ్డ పల్లెపాలెం ప్రాంతంలో నివసిస్తున్న మత్స్యకార కుటుం బాలకు 50 కేజీల బియ్యం కందిపప్పు పంచదార నూనె అందజేశారు. వీటితోపాటు దివి మా ర్కెట్ యార్డ్ ద్వారా అదనంగా ఉల్లిపాయలు బంగాళదుంపలు అందించారు. ఈ సందర్భంగా పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని 400 ఎకరాలు తుఫాను వల్ల దెబ్బ తిన్నాయని అధికారులకు తెలియజేయగా జాయింట్ కలెక్టర్ వెంటనే ఆ పొలాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ దృష్టిలో పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పులిగడ్డ పిచేశ్వరరావు, కూటమి నేతలు మండలి రామ్మోహన్ రావు గుంటూరు వినయ్ మండలి శివప్రసాద్ నాగిడి రాంబాబు, చెన్ను బాబురావు తదితరులు పాల్గొన్నారు.





## పెదపారుపూడి టిడిపి అధ్యక్షులు చంటికి మాతృవియోగం

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి) మాతృమూర్తి సరోజిని మృతిచెందగా శుక్రవారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను, రమేష్ చౌదరిని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భరతమాత ప్రజాస్వామ్య నిర్మాణ శిల్పి దివంగత నేత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అందె శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు కృష్ణాజిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్ కె గౌస్ లు పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆధునిక ప్రపంచంలో ప్రధానమంత్రి పదవిని అధిరోహించిన మహిళ ఇందిరాగాంధీ అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందారన్నారు. 1969లో మొట్టమొదటి సారిగా 14 బ్యాంకులను జాతీయం చేసిన మహోన్నత వ్యక్తి ఇందిరా గాంధీ అని మన దేశం అవ్ నీత్యాన్ని ప్రపంచానికి సాటి చెప్పి 1971లో భారతరత్న అవార్డు పొందిన తొలి మహిళగా ఇందిరా గాంధీ దేశ సేవకోసం ప్రాణాలు అర్పించిన మాతృమూర్తి ఇందిరా గాంధీ అని తన ప్రాణాలు కాపాడుడానికి నియమించబడ్డ అంగరక్షకులే ఆమెను దారుణంగా 1984 అక్టోబర్ 31న ప్రాణాలు తీశారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రభుత్వ చేయూత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తోంది. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండలంలోని కొత్తూరు తాడేపల్లి గ్రామంలో మొంథా తుఫాను వల్ల పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన వారికి ఎన్డీఏ కూటమి నేతలు శుక్రవారం నిత్యావసర వస్తువు లు, ఆర్థికసాయం అందజేశారు. పునరావాస కేంద్రాల నుంచి తిరిగి ఇళ్లకు వెళ్ళే తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం చెప్పిన సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్కరికీ రూ.1000 పరిహారం లేదా గరిష్టంగా కుటుంబానికి రూ.3000లు, 25 కేజీల బియ్యం, లీటర్ నూనె, కిలో కందిపప్పు, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు, కిలో పంచదార అందజేసినట్లు పేర్కొన్నారు.

## జాతీయ ఐక్యతా దినోత్సవ ర్యాలీ




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఉక్కుమనిషి, భారతదేశ తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని చల్లపల్లిలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ పార్కు నుంచీ పోలీసు అధికారులు, సిబ్బంది, పురప్రముకులు, వాకర్స్ ప్రతినిధులు ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటరులో మానవహారం ఏర్పాటుచేశారు. పార్కు నుంచీ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ సాగింది. హైదరాబాద్, జునాఘడ్తో పాటు అనేక సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత వల్లభాయ్ పటేల్కు దక్కుతుందనీ, దేశసమైక్యత కోసం పటేల్ చేసిన కృషి ఆదర్శమని సీఐ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పిఎస్వి.సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, ట్రైనీ ఎస్ఐఐ శ్రీలత, ప్రముకులు జి.వి.తాతారావు, తోట కృష్ణారావు, ఉప్పల సాంబశివరావు పాల్గొన్నారు.

# 22ఎ నిషేధిత భూములు ఊసేలేదు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పదిహేనువేల ఎకరాల పైచిలుకు భూముల సమస్య అయిన 22ఎ నిషేధిత భూముల ఊసేలేని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన వల్ల రైతులకు ఒరింగిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతంలో పాస్ బుక్ లపై వైఎస్ జగన్మోహన్రెడ్డి బొమ్మ ఉన్నందుకు రైతులు భూములు ప్రభుత్వం తాకట్టు పెట్టిందని కూటమి నాయకులు విష ప్రచారం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22ఎ క్రింద 40వేలకు పైగా భూములను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగిస్తే అధికారంలోకి వచ్చిన తరువాత వాటికి చుక్క పెట్టించిన కూటమి ప్రభుత్వం ఆభూములపై రైతులకు హక్కులేకుండా చేసిందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఇలాంటి భూములు 15,520 ఎకరాలను ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డితో మాట్లాడి నిషేధిత జాబితా నుంచి తొలగిస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్ళీ చుక్క పెట్టించారన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనలో ఈ భూముల ఊసేలేదని, ప్రచారానికి తప్ప రైతులకు ఒరింగేదేమీ లేదన్నారు. డ్రైన్లను చూడకుండా కృష్ణాపురంలో ఒకచోట పొలాలు చూడటం వల్ల ప్రయోజం ఏమిటన్నారు. ఎదురుమొండి దీవుల దుస్థితిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఈతెలియజేస్తే వారధి కోసం రూ.109 కోట్లు నాబార్డు నిధులు మంజూరు చేయించారని, దీనికి సంబంధించి ఎన్నికలకు ముందు టెండర్లు పిలివగా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదన్నారు. దీనిని కూడా వక్రీకరించి పవన్ కళ్యాణ్ రూ.80 కోట్లు అని అబద్ధాలు చెప్పించారని అన్నారు. ఆనాడు ఎదురుమొండి వారధి నిర్మాణానికి అడ్డుకున్నది అప్పుడు, ఇప్పుడు ఎంపీగా ఉన్న బాలశౌరి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పదివేల మందికి రహదారి సౌకర్యం కల్పించే ఎదురుమొండి వారధి నిర్మాణంకు చర్యలు తీసుకోవాలన్నారు.

**తుఫాన్ వల్ల దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి**

తుఫాన్ వల్ల దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో వరిపొలాలు చిరుపొట్ట, ఈనెక, పాలుపోసుకునే దశలో ఉన్నాయన్నారు. ఈదురుగాలులకు కంకులు రాసుకోవడం వల్ల పాలుపోసుకోక గింజలు తప్పలుగా మారిపోతాయని చెప్పారు. అందువల్ల రైతులందరికీ పరిహారం ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పవన్ పర్యటన వల్ల తమకు ఒనగూడింది ఏమీ లేదని రైతులు భాధపడుతున్నారని, నాయకులు తప్పుదారి పట్టించడం వల్ల పవన్కళ్యాణ్కు చెడ్డపేరు వచ్చిందన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు. జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్, ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయగోపాల్, వైఎస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పార్టీ నాయకులు చింతలపూడి బాలు, యాసం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే మాజీ మంత్రి జోగి రమేష్ పాట్లు

**మాజీ మంత్రి జోగి ఒక మానసిక రోగి**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి జోగి రమేష్ తన ఉనీకి కోసం మైలవరం నియోజకవర్గ ములో అలజడి సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జి కొండూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంకా నాగేశ్వరరావు(నాని) లు ఘాటుగా విమర్శించారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విలేకరులతో వారు మాట్లాడారు. మాజీ మంత్రి జోగి ఒక మానసిక రోగిని జోగి రమేష్ కల్తీ మద్యం కేసులో పీక లోతులో ఇరుక్కుపోయారని ఆయన నియోజకవర్గ ప్రజలకు కల్తీ రమేష్ గానే చరిత్రలో నిలిచిపోయారని వేములకొండ, లంకా లు ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న మైలవరం నియోజకవర్గంలో జోగి రమేష్, వై కాపా వాళ్లు అలజడి సృష్టించి సునకా నందం పొందుతున్నారు అన్న రు. జోగి రమేష్ గురువారం కేజీ వై రహదారిపై బూటకపు పాదయాత్ర లు చేయటం సిగ్గుచేటు అన్నారు.ఆయన మంత్రిగా పనిచేసిన హయంలో కేజీ వై రోడ్డు గుర్తు కు రాలేదా అని వేములకొండ, లంక ప్రశ్నించారు.మాజీ ఏఎంసి చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు మాట్లాడుతూ కేజీ బైవై రోడ్డు ఇప్పటికే 80 శాతం రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. గడ్డమడుగు,చెరువు మాధవరం గ్రామాల్లో కృష్ణ వాటర్ పైపులైన్లు ఉన్నందున, అలాగే వర్షాలు పడటం వల్ల ఆయా ప్రాంతంలో రోడ్డు నిర్మాణం జరగలేదని త్వరలో ఆ పనులు పూర్త అవుతాయరున్నారు.మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని ఉయ్యూరు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వసంత పై జోగి లేనిపోని విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని ఇక సహించే ప్రసక్తి లేదన్నారు. జోగి రమేష్ జిల్లా మంత్రిగా పనిచేసినప్పుడు రహదారులు అభివృద్ధి మరిచిపోయారని ఉయ్యూరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పజ్జురు రవికుమార్, అం కేం సురేష్, నూతక్కి రాజా, ఎంపీటీసీ సభ్యురాలు అపర్ణ,బొర్రా అశోక్, లంక రామకృష్ణ, మంచినేని రాజశేఖర్, బెజవాడ గణపతి, పజ్జూరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలలో కెఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** నిడమానూరు సమీపంలో ఉన్న శ్రీచైతన్య మయూరి రామన్ భవన్ -3, రామన్ భవన్ -4 లో కెఎల్ యూనివర్సిటీ అధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మన దేశం - మన రాష్ట్రం - మన ఆవిష్కరణలు" అనే అంశంపై కళాశాలలో ఘనంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జె.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ఇప్పటి విద్యార్థులు కేవలం పాఠాలు చదవడమే కాకుండా, దేశానికి అవసరమైన కొత్త పరిష్కారాలు ఆలోచించే సాంకేతిక సృజనకారులుగా ఎదగాలి. మన రాష్ట్రం అభివృద్ధికి యువత శక్తి, మేధస్సే మూలాధారం" అన్నారు. దేశం అభివృద్ధి, రాష్ట్రం పురోగతి, యువత ఆవిష్కరణాత్మక ఆలోచన - ఈ మూడు ఒకే దారిలో నడిస్తేనే దేశం అభివృద్ధి సాధించడంతో పాటు యువత భవితకు బంగారు బాటలు పడతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నానికి వస్తున్న గూగుల్ డేటా సెంటర్ లాంటి అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ కంపెనీలలో నిపుణులుగా విద్యార్థులను అందించడానికి వారిని టెక్నాలజీ పరంగా వారిని సిద్ధపరచడానికి కెఎల్ యూనివర్సిటీ లాంటి ప్రతిష్టాత్మకమైన విధ్యాసంస్థ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కెఎల్ యూనివర్సిటీ ఉద్యోగాల కల్పనలో వందశాతం సక్సెస్ సాధించిందన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో కెఎల్ యు ముందువరుసలో ఉందన్నారు. సదస్సులో కెఎల్ యు విద్యార్థులు స్వయంగా రూపొందించిన సాంకేతిక ప్రాజెక్టులు, పర్యావరణ పరిరక్షణ నమూనాలు, డిజిటల్ యాప్‌లు, సామాజిక పరిష్కార ప్రతిపాధనల గురించి అవగాహన కల్పించారు. శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డీన్ శరత్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యావంతులను రాష్ట్రానికి అందించడంలో శ్రీచైతన్య కళాశాల ముందుంటుందన్నారు. చాట్ జిపిటి, ఎఐ వంటి టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వస్తున్న తరుణంలో ఇంటర్ విద్యార్థులకు ఉన్నత విద్య పట్ల, ఇంజనీరింగ్ గురించి డాక్టర్ జె శ్రీనివాసరావు లాంటి వారు అవగాహన సదస్సు లు నిర్వహించడం విద్యార్థుల అదృష్టమన్నారు. మనం దేశం అంటే కేవలం భౌగోళిక సరిహద్దులు కాదు, మన సంస్కృతి, బాధ్యత, సేవా తత్పరత. విద్యార్థులు సమాజంలో మార్పుకు వేదిక కావాలి. చిన్న ఆవిష్కరణ కూడా పెద్ద మార్పు తెస్తుందని ప్రేరణాత్మకంగా సూచించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. సదస్సు నిర్వహణలో ఎగ్జిక్యూటివ్ డీన్ శరత్, కెఎయు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సదస్సు ముగింపులో అందరూ మనం దేశం - మనం రాష్ట్రం - మనం ఆవిష్కరణలు అనే నినాదాన్ని సమూహంగా పలుకుతూ జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ల అసిస్టెంట్ డైరెక్టర్ లు బొబ్బిలి సత్యనారాయణ, డాక్టర్ షణ్ముఖ్ పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో ఘనంగా కల్నల్ సి.కె. నాయుడు 130వ జయంతి వేడుకలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విశ్వవిఖ్యాత భారతీయ క్రికెటర్, భారత జాతీయ జట్టుకు తొలి కెప్టెన్ అయిన కల్నల్ సి.కె. నాయుడు 130వ జయంతి వేడుకలు మచిలీపట్నంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది, సంఘ సేవకుడు లంకి శెట్టి బాలాజీ, కళాభిమాని, సాహిత్య విద్వాంసుడు, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ టి. పెద్దిరాజు, ప్రముఖ న్యాయవాది,సినీ లిరిక్ రైటర్ కోసూరు మాధవ్ వెంకటకృష్ణ, కృష్ణా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్ స్విమ్మింగ్ పూల్ వద్ద గల పద్మభూషణ్ దివంగత సి.కె. నాయుడు విగ్రహానికి అతిధులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు ప్రముఖులు ఆయన సేవలను స్మరించి, క్రీడా రంగంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ,భారతదేశపు కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు, మచిలీపట్నం ముద్దుబిడ్డ సి.కె. నాయుడు. ఆయన భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు. 1916 నుండి 1963 వరకు సాగిన ఆయన ఫస్ట్‌క్లాస్ క్రికెట్ కెరీర్ 47 సంవత్సరాల పాటు కొనసాగి ప్రపంచ రికార్డుగా నిలిచింది. ఇంతటి మహనీయుడికి తగిన గుర్తింపు ఇవ్వడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం బాధాకరం” అన్నారు.ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ టి. పెద్దిరాజు మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి చెందిన క్రికెటర్, భారత జాతీయ జట్టుకు తొలి కెప్టెన్ కల్నల్ సి.కె. నాయుడు తెలుగు వాడిగా ఉండటం గర్వకారణం. ఆయన దూకుడు బ్యాటింగ్ శైలి, లాంగ్ సిక్సర్లు కొట్టే నైపుణ్యం భారత క్రికెట్ చరిత్రలో లెజెండరీ గాథలుగా నిలిచాయి” అన్నారు. అతను 1933లో విజ్డెన్ క్రికెటర్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్నారని, 1956లో భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న తొలి క్రికెటర్‌గా ఆయన కీర్తి చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. సి.కె. నాయుడు ఫౌండేషన్ నిర్వాహకులు బడే ప్రభాకర్, కోసూరు మాధవ్, శ్రీనివాస్ మాట్లాడుతూ క్రికెట్ ప్రపంచంలో రారాజుగా వెలిగిన మహనీయుడు కల్నల్ సి.కె. నాయుడు భారతజాతిని పతాక స్థాయిలో నిలిపారు. ఆయన గొప్పతనాన్ని విదేశీ పాలకులు స్మరించి సత్కరించగా, స్వదేశీ పాలకులు మాత్రం తగిన గుర్తింపు ఇవ్వలేదు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి, సి.కె. నాయుడు జన్మదినాన్ని ప్రభుత్వ వేడుకగా ప్రకటించాలి” అన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులు మండలి దుర్గాప్రసాద్, మండెల గిరి కుమార్ సీనియర్, బడే జీవన్, జర్నలిస్ట్ బుర్రి కృష్ణ, గుంపా శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో శుక్రవారం మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వి.కృష్ణ ఆకస్మికంగా పర్యటించి మున్సిపల్ పంపుల ద్వారా వచ్చే మంచినీటిని డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తో కలసి పరిశీలించి మంచినీటి క్లోరిన్ టెస్ట్ లను నిర్వహించి, డివిజన్లోని ప్రజలను మంచినీరు ఏ విధంగా వస్తోంది ఏమిటి అని అడిగి తెలుసుకుని మాట్లాడుతూ,ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజలు కాచి చల్లార్చిన మంచినీటిని త్రాగాలని సూచించారు.మంచినీరు సరిగా రాకపోయినా, ఎక్కడైనా మంచినీటి లీకేజీలు అయినా వెంటనే సచివాలయ, మున్సిపల్ అధికారులకు ప్రజలు తెలియజేసిన ఎడల ఆ సమస్యలను పరిష్కరించే విధంగా క్రింది స్థాయి అధికారులతో కలిసి కృషి చేస్తాము అన్నారు. ప్రజలు మంచినీటిపై అవగాహన కల్పించుకుని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ,డివిజన్లో కొన్నిచోట్ల మంచినీటి పైపు లైన్లు లీకేజీ అవుతున్నాయని, అవి వెంటనే మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ డి ఈ వి. కృష్ణను ఫణి కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా మున్సిపల్ మీటర్ రీడర్, బందారు కృష్ణ, మున్సిపల్ పిట్టర్, ఎన్. శివప్రసాద్, డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, మురా ల నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## పాగోలులో శాస్త్రవేత్తల పర్యటన

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** అకాల వర్షాల కారణంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర సందర్శన చేపట్టారు. చల్లపల్లి మండలం పాగోలులో ఘంటసాల కేవికే శాస్త్రవేత్తల బృందం శుక్రవారం పర్యటించి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వరి పంట గింజ పాలుపోసుకునే దశలో ఉందనీ, అకాల అధిక వర్షాలకు పంట దెబ్బతిని తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని కేవికే సమన్వయకర్త డా.డి.సుధారాణి అన్నారు. వర్షాలకు మానిపండు తెలుగు ఆశించే ఆస్కారం ఉంటుందని, నివారణకు వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రొపికోనజోల్ 200 మి.లీ ఎకరానికి పిచికారీ చేసుకోవాలని సూచిం చారు. అధిక ఉష్ణోగ్రతల వలన దోమ ఉధృతి కూడా పెరిగే అవకాశం ఉన్నందునపైమేట్రోజెన్ 120 గ్రా, లేదా డైనోటేఫ్యూరాన్ 80 గ్రాములు ఎకరానికి చొప్పున పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా.రేవతి, చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ, వీఏఏ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.



## మున్నేరు కాజువే బ్రిడ్జిని పరిశుభ్రం చేయిస్తున్న సర్పంచి

**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 31,మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, కార్యదర్శి గొర్రెపాటి శ్యాంకుమార్‌ల ఆధ్వర్యంలో మున్నేరు కాజ్ వే పైన వరదల వలన పేరుకు పోయిన బురద మట్టి, కాజ్ వే కి అడ్డు పడిన చెట్టు కొమ్మలను శుక్రవారంతొలగించడం జరిగింది.మున్నేరు అవతలి ఒడ్డు నుండి ఇవతలి ఒడ్డు వరకు ఉన్న వ్యర్థాలు వాటర్ ట్యాంకర్ల ద్వారా శుభ్రం గా దగ్గర ఉండి కడిగించడం జరిగింది. గ్రామ పంచాయతీ ద్వారా వరద తగ్గిన వేంటనే పారిశుధ్య చర్యలు చేపట్టిన సర్పంచ్ పద్మకుమారని ప్రజలు అభినందిస్తున్నారు. గ్రామంలో కూడా అంటువ్యాధులు ప్రభలకుండా గ్రామం అంతటా బ్లీచింగ్ చల్లడం వీదులు శుభ్రం గా ఊడిపించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.మున్నేరు వరద తగ్గడం తో గత నాలుగు రోజులుగా వర్షం, వరదల వలన ఆందోళన కు గురైన ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. ఇప్పుడిప్పుడే నీటి ముంపుకు గురైన వారు వారి ఇళ్లను శుభ్రం చేసుకుంటున్నారు. అనే ఆమె అన్నారు ప్రజలకు ఎక్కడ అసౌకర్యంగా ఉన్నా తెలియజేసినట్లయితే అక్కడ సిబ్బందితో శానిటేషన్ చేయి స్తామని ఆమె తెలిపారు.



## చేనేత కార్మికులకు ఉచితంగా నిత్యవసరాలు

**పెడన, మేజర్ న్యూస్ :** మంతా తుఫాను కారణంగా చేనేత కార్మికులు జీవనం కోల్పోవడంతో కూటమి ప్రభుత్వ ఆయాంలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు నాలుగవ వార్డులో చేనేత కార్మికులకు నిత్యవసరాలు పంపిణీ చేశామని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయుం (హన్ను) అన్నారు. ఈ మేరకు చేనేత కార్మికులకు నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ వల్ల జీవనం కోల్పోయిన చేనేత కార్మికులకు స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యం,ఒక ఆయిల్ ప్యాకెట్, పప్పు వగేరా లాంటివి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే అనిల్ కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎక్కల శ్యామలరావు జనసేన కౌన్సిల్ సభ్యురాలు మట్ట శివ పావని, అజీమ్ తదితరులు ఉన్నారు.

## గ్రామంలో పేరుకుపోయిన బురద, వ్యర్థాల తొలగింపు కార్యక్రమం చేపట్టిన గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మౌంథా తుఫాన్ ప్రభావంతో మచిలీపట్నం రూరల్ మండలం, కానూరు గ్రామంలో పేరుకుపోయిన బురద, వ్యర్థాలను కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ దగ్గరుండి పర్యవేక్షించి తొలగించే పనిని చేపట్టారు. “గోపు” మాట్లాడుతు మౌంథా తుఫాన్ కారణంగా గ్రామంలో బురద, డ్రైనేజీ నీటిని తొలగించి ప్రజలు వ్యాధుల భారిన పడకుండా బ్లీచింగ్ చల్లించడం జరిగిందన్నారు.ప్రజలు వ్యక్తి గత పరిశుభ్రత పాటిస్తే వ్యాధుల భారిన పడకుండా ఉంటారని తెలియజేసారు. దివి మహేష్, చక్కా ఏడుకొండలు, రాము, సేరు ఏసు, బొమ్మిడి కొండ, విజయ్ కుమార్, గ్రామస్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్‌గా వంపు గడవల చౌదరి బాధ్యతలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఇమడబత్తుల దిలీప్ సమక్షంలో పదవీ ప్రమాణ బాధ్యతలు స్వీకరించారు. అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యదర్శి రాజ్ కుమార్ చౌదరి చే పదవీ ప్రమాణం చేయించారు. అనంతరం చౌదరిని పాలకవర్గ సభ్యులు కూటమి నాయకులు శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ జనసేన పార్టీ నాయకులు డివిజన్ ఇన్చార్జులు గంపలభవాని, మహమ్మద్ భాషి,కొండ మేస్త్రి,ఉడుములబుజ్జి, పినిశెట్టి వేణు, మణిబాబు, మోకా రవి, యేసు, త్రిపురారి తరుణ్,లంకే శ్రీనివాస్, వడ్డీ చిరంజీవి,శాయన శివయ్య, రాంజ్యోతి,కోటి,కె ప్రసాద్,వీరబాబు, సాయికృష్ణ, గంపలకృష్ణ, పవన్, కొక్కు లక్ష్మణ్, పృద్వి,రమేశ్,వన్నెం రెడ్డిశ్రీనివాస్,మురళి,రాజేష్,ఎరువ శ్రీనివాస్, అర్బన్ బ్యాంకు పాలక వర్గ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## దేశ సమగ్రత కోసం శ్రమించిన గొప్ప వీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** దేశ సమగ్రత కోసం శ్రమించి దేశాన్ని ఐక్యం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని అంజనేయులు అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని ప్రాజెక్ట్ కామధేను (విజయ పాల ఫ్యాక్టరీ) ఆవరణలో సర్దార్ వల్లభాయ్పటేల్ 150వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.దేశంలోని సంస్థానాలన్నీ ఏకం చేయడంలో ఆయన చూపిన ధృఢసంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి యువతకు స్ఫూర్తి అన్నారు. అఖండ భారతావనిగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ తోనే సాధ్యమయిందన్నారు. సహకారం తోనే సంవృద్ధి వల్లభాయ్ పటేల్ స్పూర్తితో పాడిరైతులు సమైక్యతతో కూడిన సహకారం, ధృఢసంకల్పం వల్లే కోట్లాది రూపాయల వ్యయంతో అత్యాధునిక సాంకేతికతో నిర్మిం చిన ప్రాజెక్ట్ కామధేను నిర్మిచడంతో పాటు దేశంలోనే అత్యధిక సంక్షేమాన్ని పాడిరైతులకు చేరువ చేస్తున్నామన్నారు.అప్పుడే స్వాతంత్రం వచ్చిన పసిగుడ్డు లాంటి భారతదేశాన్ని ఒంటి చేత్తో ఏకం చేసిన గొప్ప మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. యా వత్ భారతదేశంలోని ప్రజలందరూ ఒకే కుటుంబంలా జీవిస్తూ.. జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి తనవంతు సేవ చేయాలని అన్నారు.తదనంతరం ఫ్యాక్టరీ సిబ్బంది,విద్యార్థులతో కలిసి జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంట పొలాలలోని నీరు దిగువకు పోయేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తుపాను కారణంగా ముంపుకు గురైన పంట పొలాలలోని నీరు బయటకు పోయేందుకు వ్యవసాయ అధికారులు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుంచి ఇరిగేషన్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు (ఏఈ), వ్యవసాయ అధికారులతో(ఏఓ) టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. మొంథా తుపాను కారణంగా జిల్లాలో ముంపుకు గురైన పంట పొలాల్లోని నీరు బయటకు పోయేందుకు తీసుకుంటున్న చర్యలు, ఇరిగేషన్ మురుగుకాలువల స్థితిగతులపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ముంపుకు గురైన పంట పొలాల ప్రాంతాలను సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తెలియపరచాలని, తద్వారా నీరు బయటకు పోయేందుకు వీలుగా సాగునీటి మురుగు కాలువల్లోని గుర్రపుడెక్క, తూడు తొలగింపుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కృత్తివెన్ను మండలంలోని సీతనపల్లి నీలిపూడి మధ్య వెళ్లే డ్రైనేజీ గుర్రపు డెక్క, తూడుతో నిండిపోయిందని, దీనివల్ల ఆ ప్రాంత పరిధిలోని పంట పొలాలలోని నీరు సవ్యంగా బయటకి పోవడం లేదని ఏవో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బంటుమిల్లి మండలం చోరంపూడి వద్ద డ్రైనేజీ తూములు పూడుకుపోయి నీరు పారడం లేదని, దీనివల్ల ములపర్రు, ఆముదాలపల్లి తదితర ప్రాంతాల పొలాలలోని నీరు తగ్గడం లేదని తెలిపారు. కృష్ణానదికి వరద నీరు పెరగడం వల్ల నాగాయలంక, కోడూరు మండలాల్లో మురుగు కాలువలు పొంగి ఉన్నాయని దీనివల్ల పొలాల్లోని నీరు ముందుకు సాగడం లేదని అధికారులు కలెక్టర్కు వివరించారు. ఏఓలు, ఏఈలు పంట పొలాలలోని నీరు బయటకు పంపటం అత్యధిక ప్రాధాన్యతాంశంగా భావించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ, జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ అన్నారు. ఈ రోజు ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కోర్టు సెంటర్ నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పి అడ్మిన్ వివి నాయుడు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణతో కలిసి జండా ఊపి ఐక్యత పరుగును ప్రారంభించారు. ఈ పరుగు నందు పోలీస్ అధికారులు, సిబ్బంది, ఉత్సాహంగా పాల్గొని మనమంతా సమానమే అని చాటారు.పరుగు అనంతరం ఏ ఆర్ పోలీస్ పెరేడ్ మైదానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ,ఇతర పోలీసు అధికారులు పూల మాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దేశ ఐక్యతకు, అంతర్గత భద్రతకు కట్టుబడి ఉంటామని, ఎస్పీ సిబ్బంది అందరితో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం 564 సంస్థానాలుగా విడిపోయి ఉన్న దేశాన్ని ఒకటిగా చేసి ఏక తాటిపై నడిపించిన మహనీయుడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్. ఈరోజు ఆయన జన్మదినాన్ని రాష్ట్రీయ ఏక్తా దివాస్‌గా జరుపుకోవడం గర్వించదగిన అంశం. పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన యొక్క పాత్ర అద్భుతమని, అందుకు ప్రతీకగా హైదరాబాదులోని జాతీయ పోలీస్ అకాడమీకి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని నామకరణం చేయడం ఆయన యొక్క గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. ఇంగ్లాండ్లో బారిష్టర్ పట్టా పుచ్చుకొని, స్వదేశానికి తిరిగి వచ్చి దేశంలో జరుగుతున్న జాతీయ ఉద్యమానికి ఆకర్షితుడై మహాత్మా గాంధీ నిరాకరణ ఉద్యమంలో భాగస్వామ్యం వహించి, స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారు. అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతిలో పరిష్కరించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు.మరణానంతరం భారతరత్న బిరుదుతో ప్రభుత్వం ఆయన సేవలను కొనిఆడింది. చరిత్ర పుటల్లో నిలిచిపోయే వ్యక్తిత్వం కలిగిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనందరికీ ఆదర్శమని,దేశ సమగ్రతను కాపాడిన వ్యక్తి పటేల్. ఆయన సంకల్పాన్ని ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకొని దేశ సమైక్యతకు సమగ్రతకు కృషి చేయాలని అంతర్గత భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి జాతీయ ఐక్యతలో భాగ్యం కావాలని తెలిపారు.

# శివాలయంలో స్ట్రాంగ్ రూముని ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత

**పెడన, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శ్రీ గంగా పార్వతి సమేత అగస్యేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి గర్భాలయ ముఖ ద్వారమునకు వెండి తాపడం, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తమ హయాంలోనే ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన లాంఛనంగా స్ట్రాంగ్ రూములను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బల్ల ప్రసాద్ అధ్యక్షతన వహించగా, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీక మాస పర్వదినాన పెడన పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ






గంగా పార్వతి అగస్తేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. పూజ అనంతరం నూతనంగా నిర్మించిన స్ట్రాంగ్ రూమ్ ఆఫీస్ రూమ్ ప్రారంభోత్సవం చేసామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏర్పడిన కమిటీ స్వామి వారి గర్భాలయ ద్వారమునకు వెండి తాపడం తో పాటు పాలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం అభినందనమియమని పేర్కొన్నారు.కలిదిండి కి చెందిన పరిశ్రమకు వేత్త పోలవరపు అజయ్ కుమార్ దాతృత్వం ప్రశంసనీయమని కొనియాడారు.అనంతరం దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కట్టా హేమసుందర మూర్తి,చందన నారాయణరావు, పరసా జితేంద్ర,ఇమ్మడి నాగపోతారావు,పడమట బలరాం, అర్జా నాగేష్, ఒడుగు తులసీరావు,, నాయకులు కార్యకర్తలు భక్తులు కూటమి నాయకుల కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



## 17వ డివిజన్‌లో చెట్లు తొలగింపు



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి 17వ డివిజన్ తారకరామ నగర్‌లో చెట్లు విరిగి పడడంతో సంబంధిత అధికారులను పిలిపించి దగ్గరుండి టీడీపీ డివిజన్ అధ్యక్షురాలు రాయి రంగమ్మ చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో పొట్ల రమణ,ఎస్కే సునామి, వెంకటేశ్వర్ రెడ్డి, వేల్పుల గురవయ్య,, వెంకయ్య, కళ్యాణ్, వెంకన్న స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులుకలగకూడదనే ఉద్దేశ్యంతో తూర్పు శాసన సభ్యులు గద్దె రామ మోహన్ ఆదేశానుసారం శుక్రవారం 17వ డివిజన్ లో ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించినట్లు టిడిపి నాయకులు తెలిపారు.

## తోట్లవల్లూరులో కృష్ణానది వరదలు పరిశీలించిన ఎమ్మెల్యే

### ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని హామీ



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామం వద్ద మొంథా తుఫాన్ కారణంగా వచ్చిన కృష్ణానది వరద పరిస్థితిని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. నిన్నటి వరకు ప్రమాదకరంగా ప్రవహించిన కృష్ణా నది వరద ఈ రోజు కాస్త తగ్గుముఖం పట్టిందని, అధికారులు 24/7 క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ముందుచూపుతో, తుఫాన్ హెచ్చరికల నాటి నుండే మొత్తం యంత్రాంగం అప్రమత్తమైందన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించి, స్వంత కుటుంబ సభ్యులలాగా అధికారులు చూసుకున్నారని పేర్కొంటూ అధికారులను అభినందించారు. వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు నియోజకవర్గంలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారని, ఏ ఒక్క రైతూ అధైర్యపడవలసిన పని లేదన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని, త్వరలోనే ఇన్పుట్ సబ్సిడీపై ప్రకటన చేసి రైతులను ఆదుకుంటామన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మన ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999